నమస్తే తెలంగాణ
నిపుణ II
Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీ పరీక్షల ప్రత్యేకం
మంగళవారం 3 అక్టోబర్ 2023

| సైబీరియా ఉత్తర అమెరికా మధ్య గల జల భాగం ఏది? | ఎస్కిమోలను మొదట చూసిన బయటి ప్రజలు ఎవరు? | టండ్రా ప్రాంతంలో సూర్యుడు అసలు అస్తమించని నెలలు ఏవి? | ఎస్కిమోలు ఉపయోగించే బండ్లను ఏ జంతువులు లాగుతాయి? |
|---|---|---|---|
| బేరింగ్ జలసంధి | వైకింగ్‌లు | ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ | కుక్కలు |

# భారత రాజ్యాంగంపై అత్యధిక ప్రభావాన్ని చూపించినది ఏది?




**1. కింది స్టేట్‌మెంట్లను పరిశీలించండి.**
ఎ. బ్రిటన్ తరహాలో భారతదేశంలో రెగ్యులర్ పోలీస్ దళాన్ని ఏర్పాటు చేసిన మొదటి గవర్నర్ జనరల్ వారెన్ హేస్టింగ్స్
బి. రెగ్యులేటింగ్ చట్టం 1773 ద్వారా కలకత్తాలో సుప్రీంకోర్టును ఏర్పాటు చేశారు.
సి. భారతీయ శిక్షాస్మృతి 1860లో అమల్లోకి వచ్చింది.
1. ఎ, బి  2. బి, సి
3. ఎ, సి  4. ఎ, బి, సి

**2. రెగ్యులేటింగ్ చట్టం – 1773కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?**
ఎ. భారతదేశానికి సంబంధించిన తొలి లిఖిత చట్టం
బి. ఈ చట్టాన్ని 1773 మే 18న అప్పటి బ్రిటిష్ ప్రధాని లార్డ్ నార్త్ బ్రిటిష్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు.
సి. బెంగాల్ గవర్నర్ హోదాను గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్‌గా మార్చారు.
డి. ఈ చట్టం ప్రకారం మొదటి గవర్నర్ జనరల్ వారెన్ హేస్టింగ్స్
1. ఎ, బి  2. బి, డి
3. ఎ, బి, సి, డి  4. ఏదీకాదు

**3. ఏ ప్రణాళిక ఆధారంగా, ఇండియన్ ఇండిపెండెన్స్ బిల్, 1947ను బ్రిటిష్ పార్లమెంట్ ఆమోదించింది?**
1. ఇండియన్ కాంగ్రెస్ ప్రణాళిక
2. సప్రూ ప్రణాళిక
3. వేవెల్ ప్రణాళిక
4. మౌంట్‌బాటన్ ప్రణాళిక

**4. చార్టర్ చట్టం – 1813కు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?**
1. భారతీయ విద్యాభివృద్ధికి లక్ష రూపాయలతో నిధి ఏర్పాటు చేశారు.
2. సివిల్ సర్వెంట్లకు శిక్షణ సదుపాయాన్ని కల్పించారు.
3. ఈ చట్టం ద్వారా మత మార్పిడులకు అవకాశం ఏర్పడింది
4. మత నియోజక వర్గాలను ఏర్పాటు చేశారు

**5. కింది స్టేట్‌మెంట్లు పరిశీలించండి.**
ఎ. 1853 చార్టర్ చట్టం, భారతీయ వర్తకంలో ఈస్టిండియా కంపెనీ గుత్తాధిపత్యాన్ని రద్దు చేసింది.
బి. భారత ప్రభుత్వ చట్టం 1858 ప్రకారం, బ్రిటిష్ పార్లమెంట్ ఈస్టిండియా కంపెనీని పూర్తిగా రద్దుచేసి, భారతదేశాన్ని నేరుగా పాలించే బాధ్యతను చేపట్టింది.
**పై స్టేట్‌మెంట్లలో సరైనది ఏది?**
1. ఎ  2. బి
3. ఎ, బి  4. ఏదీ కాదు

**6. కింది వాటిని సంవత్సరాల ఆధారంగా సరైన క్రమంలో అమర్చండి?**
i. సైమన్ కమిషన్
ii. రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి
iii. ఫెడరల్ కోర్టు ఏర్పాటు
iv. మూడో రౌండ్ టేబుల్ సమావేశం
1. i, ii, iii, iv  2. ii, i, iv, iii
3. i, iii, iv, ii  4. ii, i, iii, iv

**7. భారత రాజ్యాంగంపై అత్యధిక ప్రభావాన్ని చూపించినది ఏది?**
1. 1935లో భారత ప్రభుత్వ చట్టం
2. యు.ఎస్.ఎ రాజ్యాంగం
3. బ్రిటిష్ రాజ్యాంగం
4. ఐక్యరాజ్యసమితి చార్టర్

**8. భారత కౌన్సిళ్ల చట్టం–1909కి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?**
ఎ. ఈ చట్టాన్ని మింటో –మార్లే సంస్కరణలు అని పేర్కొంటారు.
బి. అప్పటి గవర్నర్/వైస్రాయ్ లార్డ్ – మింటో, భారత వ్యవహారాల కార్యదర్శి – మార్లే
సి. గవర్నర్ కార్యనిర్వాహక మండలిలో తొలిసారి భారతీయులకు సభ్యత్వాన్ని కల్పించారు
డి. సభ్యత్వాన్ని పొందిన తొలి భారతీయుడు సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
1. ఎ, బి  2. బి, సి
3. సి, డి  4. ఎ, బి, సి, డి

**9. భారత ప్రభుత్వ చట్టం –1935 ప్రకారం ప్రాంతీయ కార్యనిర్వహణకు సంబంధించిన అంశాలు ఏవి?**
1. సంస్థానాల కార్యనిర్వహణ అధికారాలను గవర్నర్‌కు ఇవ్వడం
2. మంత్రిమండలి గవర్నర్‌కు సలహాలు ఇవ్వడం
3. ప్రాంతీయ శాసన సభ్యుల ఓటింగ్ ద్వారా గవర్నర్ తొలగించబడతాడు.
**పై వాటిలో సరైనవి ఏవి?**
1. 1, 2  2. 1, 3
3. 2, 3  4. 2

**10. కింది సంఘటనలను వరుస క్రమంలో గుర్తించండి?**
1. ఆగస్టు ప్రతిపాదనలు, సిమ్లా సమావేశం, సి.ఆర్. ఫార్ములా, క్యాబినెట్ మిషన్
2. క్రిప్స్ ప్రతిపాదనలు, ఆగస్టు ప్రతిపాదనలు, వేవెల్ ప్రణాళిక, క్యాబినెట్ మిషన్
3. ఆగస్టు ప్రతిపాదనలు, క్రిప్స్ ప్రతిపాదనలు, సి.ఆర్. ఫార్ములా, సిమ్లా సమావేశం, క్యాబినెట్ మిషన్
4. క్రిప్స్‌ప్రతిపాదనలు, ఆగస్టు ప్రతిపాదనలు, వేవెల్ ప్రణాళిక, సి.ఆర్. ఫార్ములా, క్యాబినెట్ మిషన్

**11. కింది వాటిలో 1919 భారతీయ చట్టంలోని ప్రధాన లక్షణాలు ఏవి?**
ఎ) రాష్ట్రాల కార్యనిర్వహణ ప్రభుత్వంలో ద్వంద్వ పాలనను ప్రవేశపెట్టడం.
బి) ముస్లింలకు విడిగా మతపరమైన నియోజక గణాలను ప్రవేశపెట్టడం
సి) కేంద్ర, రాష్ట్రాలకు శాసనపరమైన అధికారాన్ని దత్తం చేయడం
డి) కేంద్ర, రాష్ట్ర శాసన వ్యవస్థల విస్తరణ, పునర్వ్యవస్థీకరణ
**సరైన సమాధానం ఎంపిక చేయండి?**
1. ఎ, బి, సి  2. సి, డి
3. ఎ, బి, డి  4. ఎ, సి, డి

**12. ప్రస్తుత భారత రాజ్యాంగం కింద కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య శాసన నిర్మాణాధికారాల విభజన, కొన్ని విషయాల్లో 1935 భారత ప్రభుత్వ చట్టం కింద కేంద్రానికి, రాష్ట్రాలకు (ప్రావిన్స్‌లకు) మధ్యగల అధికారాలను పోలి ఉన్నాయి. ఆ విషయాలేవి?**
A. మూడు జాబితాల విషయాల మధ్య ఏదైనా ఒక విషయం అతి వ్యాపనం చెందినట్లయితే , రెండింటిలోనూ కేంద్ర శాసన వ్యవస్థకే ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది.
B. ఉమ్మడి జాబితా ప్రతికూలత ఉన్న సందర్భంలో, రెండింటిలోనూ రాష్ట్ర శాసనం మీద కేంద్ర శాసనానికే చెల్లుబాటు ఉంటుంది.
C. రెండింటిలోనూ అవశిష్టాధికారాలను కేంద్ర శాసన వ్యవస్థకే అప్పగించడం జరిగింది.
1. A, B, C  2. A, B
3. A, C  4. B, C

**13. రెగ్యులేటింగ్ చట్టం – 1773కి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?**
1. ఈ చట్టం ఆధారంగా 1774లో కలకత్తా అలో పోర్ట్ విలియంలో సుప్రీంకోర్టును ఏర్పాటు చేశారు.
2. ఒక ప్రధాన న్యాయమూర్తి, ముగ్గురు సాధారణ న్యాయమూర్తులు ఉన్నారు.
3. మొదటి న్యాయమూర్తి సర్ ఎలిజా ఇంపే
4. పైవన్నీ సరైనవే

**14. మత ప్రాతిపదికన తొలిసారి నియోజకవర్గ గణాల ఏర్పాటుకు అవకాశం కల్పించిన చట్టం?**
1. భారత కౌన్సిళ్ల చట్టం – 1919
2. భారత ప్రభుత్వ చట్టం – 1935
3. భారత కౌన్సిళ్ల చట్టం – 1909
4. భారత స్వాతంత్య్ర చట్టం – 1947

**15. భారత ప్రభుత్వ చట్టం–1935లోని ముఖ్యాంశాలు ఏవి?**
1. ప్రావిన్స్‌ల స్వతంత్రత
2. కేంద్రంలో ద్విసభా విధానం
3. రాష్ట్రాల్లో ద్వంద్వ సభ రద్దు
1. 2, 3  2. 1, 2
3. 1, 3  4. 1, 2, 3

**16. ఇంగ్లండ్ ప్రధాని అట్లీ కేబినెట్ మిషన్ ప్రణాళికను ఎప్పుడు ప్రకటించారు?**
1. 1942  2. 1946
3. 1943  4. 1944

**17. భారత రాజ్యాంగ చరిత్ర క్రమాలను వరుస క్రమంలో అమర్చండి?**
ఎ) క్యాబినెట్ మిషన్ ప్లాన్
బి) మింటోమార్లే నివేదిక
సి) మాంటెగ్ – చేమ్స్ ఫోర్డ్ నివేదిక
డి) సైమన్ కమిషన్ నివేదిక
1. బి, సి, డి, ఎ  2. సి, బి, ఎ, డి
3. ఎ, డి, బి, సి  4. సి, డి, ఎ, బి

**18. భారత కౌన్సిళ్ల చట్టం – 1909ని ఉద్దేశించి హిందువులకు, ముస్లింలకు మధ్య వేర్పాటు బీజాలు వేసి, వారి మధ్య అడ్డుగోడలు సృష్టించిందని, భారత విభజనకు నాంది పలికిందని వ్యాఖ్యానించింది ఎవరు?**
1. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
2. గాంధీజీ
3. జవహర్‌లాల్ నెహ్రూ
4. ఎవరూ కాదు

**19. కింది స్టేట్‌మెంట్లు పరిశీలించండి :**
భారత ప్రభుత్వ చట్టం 1935
ఎ. రాష్ట్రీయ స్వయం ప్రతిపత్తిని సమకూర్చింది
బి. ఫెడరల్ కోర్టు ఏర్పాటుకు వీలు కల్పించింది.
సి. కేంద్రంలో అఖిల భారత సమాఖ్యకు వీలు కల్పించింది
1. ఎ, బి  2. బి, సి
3. ఎ, సి  4. ఎ, బి, సి

**20. 1919 చట్టానికి సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?**
ఎ. 1919 భారత ప్రభుత్వ చట్టాన్ని మాంటెగ్– ఛేమ్స్‌ఫర్డ్ సంస్కరణలు అని పేర్కొన్నారు.
బి. నాటి భారత కార్యదర్శి మాంటెగ్
సి. నాటి భారత వైస్రాయ్ ఛేమ్స్‌ఫర్డ్
డి. ఈ చట్టాన్ని 1919లో రూపొందించినప్పటికీ 1921 నుంచి అమల్లోకి వచ్చింది.
1. ఎ, బి, సి, డి  2. ఎ, డి
3. ఎ, బి, సి  4. పైవేవీ కాదు

**21. 16 మే 1946లో వచ్చిన క్యాబినెట్ మిషన్ ప్రణాళికకు సంబంధించిన కింది వాటిలో సరైంది ఏది?**
1. బ్రిటిష్ ఇండియా చేత రాష్ట్రాలకు కార్యనిర్వాహణ, శాసనపర అధికారాలను కేంద్రం నుంచి బదిలీ అయ్యాయి.
2. సంస్థానాలు కార్యనిర్వహణ, శాసనపర అధికారాల నుంచి విముక్తి పొందాయి.
**పై వాటిలో సరైనవి ఏవి?**
1. 1  2. 2
3. 1, 2  4. ఏదీ కాదు

**22. మాంటెగ్–ఛేమ్స్‌ఫర్డ్ సంస్కరణలు – 1919కు సంబంధించి కింది వాటిలో సరైంది?**
1, రాష్ట్ర స్థాయిలో ద్వంద్వ పాలనను ప్రవేశపెట్టారు.
2. దేశంలో మొదటిసారిగా ద్విసభా పద్ధతిని ప్రవేశపెట్టారు.
3. భారత హై కమిషనర్ అనే పదవిని సృష్టించారు
4. పైవన్నీ సరైనవే

**23. ఏ కమిటీ సూచన మేరకు భారత్‌కు విడిగా ఒక పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేశారు?**
1. లీ కమిషన్  2. సైమన్ కమిషన్
3. క్రిప్స్ కమిషన్  4. ఏదీ కాదు

**24. 1947 ఆగస్టు 15 తర్వాత క్యాబినెట్ వ్యక్తులు, వారు నిర్వహించిన శాఖలను జతపర్చండి.**
ఎ) జాన్ మత్తాయ్  i. విదేశీ వ్యవహారాలు
బి) సి.హెచ్.బాబా  ii. వ్యవసాయం
సి) జవహర్‌లాల్ నెహ్రూ  iii. రైల్వేలు
డి) బాబూ రాజేంద్రప్రసాద్  iv. వాణిజ్య
1. ఎ–i, బి–ii, సి–i, డి–iv
2. ఎ–iii, బి–iv, సి–i, డి–ii
3. ఎ–iv, బి–iii, సి–ii, డి–i
4. ఎ–iii, బి–iv, సి–ii, డి–i

**25. మత ప్రాతినిధ్యం ప్రకారం సిక్కులకు, క్రిస్టియన్లకు, ఆంగ్లో ఇండియన్లకు, ఐరోపా వారికి ప్రత్యేక నియోజక వర్గాలను ఏ చట్టం ప్రకారం ప్రకటించారు?**
1. భారత కౌన్సిళ్ల చట్టం – 1909
2. భారత కౌన్సిళ్ల చట్టం – 1919
3. భారత ప్రభుత్వ చట్టం – 1935
4. భారత స్వాతంత్య్ర చట్టం – 1947

**26. కింది వాటిలో ఆలిండియా స్టేట్ పీపుల్స్ కాన్ఫరెన్స్ లక్ష్యం ఏది?**
1. సంస్థానాల్లో బాధ్యతాయుత ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం
2. సంస్థానాల్లో కాంగ్రెస్ పలుకుబడిని వ్యతిరేకించడం
3. సంస్థానాల్లో ప్రజామండళ్లను అణచివేయడం
4. సంస్థానాల సమావేశం ఏర్పాటు చేయడం

**27. భారత రాజ్యాంగానికి ప్రధాన ఆధారం?**
1. అమెరికన్ రాజ్యాంగం
2. ఫ్రెంచి రాజ్యాంగం
3. బ్రిటిష్ రాజ్యాంగం
4. భారత ప్రభుత్వ చట్టం 1935

**28. '1919 సంస్కరణలు అసంతృప్తి, నిరాశతో పాటు సూర్యుడు లేని ఉదయం'గా ఉందని అభిప్రాయపడింది ఎవరు?**
1. బాలగంగాధర్ తిలక్
2. బిపిన్ చంద్రపాల్
3. లాలా లజపతిరాయ్
4. అరవింద ఘోష్

**29. 1773 రెగ్యులేటింగ్ చట్టాన్ని దేనికి ప్రథమ చర్యగా పేర్కొంటారు?**
1. భారతదేశం కోసం శాసనం చేసే బ్రిటిష్ పార్లమెంట్ హక్కును నొక్కి చెప్పడం
2. కార్యనిర్వాహక వర్గం నుంచి శాసన వ్యవస్థను వేరు చేయడం
3. కార్యనిర్వాహక వర్గం నుంచి న్యాయ వ్యవస్థను వేరు చేయడం
4. శాసన నిర్మాణాన్ని కేంద్రీకరించడం

**30. ఏ సంస్కరణలను బ్రిటిషర్లు ప్రకటించి ఉండాల్సింది కాదని, ఏ చట్టాన్ని భారతీయులు స్వీకరించడం తగదని శ్రీమతి అనిబీసెంట్ వ్యాఖ్యానించారు?**
1. భారత కౌన్సిళ్ల చట్టం – 1919
2. భారత కౌన్సిళ్ల చట్టం – 1909
3. భారత ప్రభుత్వ చట్టం – 1935
4.భారత స్వాతంత్య్ర చట్టం – 1947

**31. సైమన్ కమిషన్‌ను బ్రిటిష్ ప్రధాని బాల్డ్విన్ ఎప్పుడు ప్రకటించారు?**
1. 1927 జనవరి  2. 1927 ఆగస్టు
3. 1927 నవంబర్  4. 1927 డిసెంబర్

**32. "మానవులను సమానంగా సృష్టించడమైంది" అని మొదట ప్రకటించిన పత్రం ఏది?**
1. మాగ్నాకార్టా
2. మానవ హక్కుల ప్రకటన 1789
3. స్వాతంత్య్ర ప్రకటన 1776
4. భారత రాజ్యాంగం 1950

**33. భారతదేశంలో ఈస్టిండియా కంపెనీ పౌర, సైనిక, రెవెన్యూ వ్యవహారాలను బ్రిటిష్ ప్రభుత్వం పూర్తిగా నియంత్రించడానికి వీలుగా బ్రిటన్‌లో నియంత్రణ బోర్డు ఏర్పాటుకు మూలమైన చట్టం ఏది?**
1. 1773 రెగ్యులేటింగ్ చట్టం
2. 1784 పిట్స్ ఇండియా చట్టం
3. 1833 చార్టర్ చట్టం
4. 1858 భారత ప్రభుత్వ చట్టం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1–2 | 2–3 | 3–4 | 4–4 |
| 5–2 | 6–2 | 7–1 | 8–4 |
| 9–1 | 10–3 | 11–4 | 12–1 |
| 13–4 | 14–3 | 15–4 | 16–2 |
| 17–1 | 18–3 | 19–4 | 20–1 |
| 21–3 | 22–4 | 23–1 | 24–2 |
| 25–2 | 26–1 | 27–4 | 28–1 |
| 29–1 | 30–1 | 31–3 | 32–3 |
| 33–2 | | | |

టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639